# కేయూ భూములు కాపాడండి..

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



8లో


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 230 | శనివారం | 16 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# కవిత అరెస్టుపై.. వెల్లువెత్తిన నిరసన







- రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ ఎమ్మెల్యేలు
- నల్ల జెండాలతో ర్యాలీలు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ
- కవిత అరెస్ట్ అంటే మహిళలపై ఉక్కు పాదం మోపడమే అంటూ మండిపాటు
- మోడీ రాకముందు.. ఈడీ వస్తుందంటూ విమర్శ

భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కుమార్తె ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కవిత అరెస్టుకు నిరసనగా బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మోడీ, అమిత్ షా, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు బీఆర్ఎస్ నాయకులతో చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోవడంతో వారిని బలవంతంగా అక్కడినుంచి తొలగించారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



## మహిళల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

8లో

# మోగిన నగారా



- మే 13న ఎన్నికలు, జూన్ 4న కౌంటింగ్
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికలు

8లో..

## కష్టపడితే ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



8లో

# కవిత అరెస్ట్ పై..
# వెల్లువెత్తిన నిరసన



**రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ ఎమ్మెల్యేలు**

**నల్ల జెండాలతో ర్యాలీలు**

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ**

**కవిత అరెస్ట్ అంటే మహిళలపై ఉక్కు పాదం మోపడమే అంటూ మండిపాటు**

**మోడీ రాకముందు.. ఈడీ వస్తుందంటూ విమర్శ**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్వర్యంలో కాళోజి జంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల నుంచి కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ మోడీ, అమిత్ షా ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడంతోపాటు ప్రతిపక్ష పార్టీలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న మోడీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన, ప్రజల పక్షాన ఎవరు పోరాటాలు చేసిన, ప్రజల హక్కులు కోసం, రైతుల హక్కులు కోసం ఎవరు పోరాడినా ఆయా వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, పార్టీలు, నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేంద్ర ఆధీనంలో ఉన్నటువంటి సీబీఐ, ఐటి, ఈడి దాడులు చేయించి, అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షమే లేకుండా భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. ఉద్యమ నేపథ్యం కలిగిన బీఆర్ ఎస్ పార్టీ దేనికి భయపడేది లేదన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఢిల్లీలో రైతుల పక్షాన నిలిచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామికంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చి, బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందంటూ మండి పడ్డారు. కేసీఆర్ మనోస్థైర్యాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో గతంలో, ఇప్పుడు ఎమ్మెల్యేల పైన, ఎంపీల పైన, మంత్రులపైన, ఈడి, ఐటి దాడులు చేయిస్తున్నారన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న కేసిఆర్ పుత్రిక కవితపై అకారణంగా ఈడీ దాడులు చేసి, అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కవిత అరెస్ట్ అంటే తెలంగాణ మహిళలపై ఉక్కు పాదం మోపడమే అని భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా గులాబీ సైనికులు మరింత పట్టుదలతో పని చేయాలని హితువు పలికారు. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. సుప్రీం కోర్టు గడువు ఇచ్చినా కూడా ఈడీ కోర్టును ధిక్కరించిందన్నారు. ఈడీపైన పోరాటం చేస్తామని, కోర్టులోనే తేల్చుకుంటామని అన్నారు. శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ముందస్తు ఇన్ఫర్మేషన్ లేకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం బీజేపీ కుట్రలో భాగమే అన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే మోడీ రాకముందే ఈడీ వస్తుందన్న నిజం తేటతెల్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ సుధీర్ కుమార్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు సొదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజ్, బొంగు అశోక్ యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్లు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, పులి రజనీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### వరంగల్ చౌరస్తాలో..

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని, ఎన్నికల్లో లబ్ధి కోసం బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆరోపించారు. శనివారం వరంగల్ చౌరస్తా లో డివిజన్ కార్పొరేటర్ గందె నవీన్ కల్పన అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు కుట్రకోణం దాగి ఉందన్నారు. ఈడీ, ఐటీలు మోడీ జేబు సంస్థలుగా మారాయని విమర్శించారు. కవితను అరెస్ట్ చేయకూడదంటూ సుప్రీంమ్ కోర్టును స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేక తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేసేంతవరకు వెంటపడతామన్నారు. పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు మారుపల్ల రవి, సిద్ధం రాజు, బోగి సువర్ణ సురేష్, టి.రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, వొగిలిశెట్టి అనిల్, అజమ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, పూజారి విజయ్, అనిల్, ఇక్బాల్, యాకయ్య, యాకుబ్, బజ్జూరి వాసు, తాంద్ర భాస్కర్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దీపాదాస్ మున్షీని కలిసిన పసునూరి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గాంధీ భవన్ లో శనివారం మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పసునూరి దయాకర్ ను సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతనను కాంగ్రెస్ పార్టీలో చేరేలా చేశాయని పసునూరి దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పసునూరి దయాకర్ ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిశారు.

## వారం రోజుల కస్టడీకి కవిత

**పది రోజులు కోరిన ఈడీ అధికారులు**

**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు వారం రోజుల ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను, లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని విరీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతోంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరించారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిల్కై ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని, రూ.30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. అప్‌కు రూ.100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీ పేర్కొంది. అమెను పది రోజుల పాటు కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా ఏడు రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన పుల్లా దంపతులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, ఆమె భర్త మాజీ మున్సిపల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ పుల్లా భాస్కర్ శనివారం హైద్రాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల నగరా మోగడానికి కొన్ని గంటలకు ముందే బీఆర్ ఎస్ కు పుల్లా దంపతులు భారీ షాక్ ఇచ్చారు. వీరితోపాటు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోషక విలువలు గల చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను గర్భిణీలు తీసుకున్నట్లయితే తమతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జీవించగలుగుతారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కరీమాబాద్ సెక్టార్ బొడ్రాయి సెంటర్ లో పోషణ పక్ష కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్ వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రులు చేర్పించినట్లయితే ఆహారపు అలవాట్లతోపాటు క్రమశిక్షణ కలిగి ఉంటారన్నారు. అంగన్వాడీ సెంటర్ లో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి గర్భిణీ స్త్రీలకు సీమంతంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, పరకాల :** మంచినీటి సరఫరా పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ రఘునారాయణ, పంచాయతీ కార్యదర్శి శైలజ శనివారం ప్రారంభించారు. పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో మంచినీటి సరఫరా నీటి ఎద్దడి నివారణకు సత్వరం మైనర్ రిపేర్లు చేయడానికి ఎమ్మెల్యే నిధుల నుంచి ఆర్ డబ్ల్యూఎస్ స్కీం కింద రెండు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ పనులను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మల్లక్కపేట మాజీ సర్పంచ్, అల్లం రఘు నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఓరుగంటి శైలజ ప్రారంభించారు.

## చెరువు కట్ట మరమ్మతు పనులు ప్రారంభం

**వరంగల్ వాయిస్, పరకాల :** మల్లక్కపేట గ్రామంలోని పెద్ద చెరువు వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్ట తెగిపోవడం జరిగింది. ఆ చెరువు కట్ట మరమ్మతు కోసం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.16,60,000 నిధులు మంజూరు చేశారు. కట్ట మరమ్మత్తు పనులను పరకాల మాజీ సింగిల్ విండో చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం జయ రఘునారాయణ, పంచాయతీ కార్యదర్శి పోరుగంటి శైలజ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానూరి రాజు కాంటెస్టెడ్ ఎంపీటీసీ అంబిరు మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్, మాజీ ఉపసర్పంచ్ లడే భాస్కరరావు, మాజీ ఉపసర్పంచ్ సంగెం బ్రహ్మచారి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మటి చార్లెస్, సీనియర్ నాయకులు తిక్క పాల్, గంగోజుల వెంకటేశ్వర్లు, భయ్యా మధుకర్, దొమ్మటి మల్లయ్య, దొమ్మటి శంకరయ్య, దుమల రాజేందర్, బొల్లికొండ రమేష్, డెంగు శంకర్రావు, చెన్న నగేష్, యూత్ నాయకులు అల్లం కార్తీక్, బండి రవి, ఓనపాకల సాంబయ్య, ఓనపాకల చిలుకయ్య, పైడిపాల బాలకృష్ణ, దొమ్మటి మధు, గంగోజుల రాకేష్, తిక్క రామకృష్ణ, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోరు ఏర్పాటుకు భూమి పూజ



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** కాళేశ్వరం గ్రామంలో ఎస్సీ కాలనీలో (1వ వార్డ్)వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ నిధుల నుంచి రూ. 2లక్షల మంజూరు చేసి శనివారం కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు బోర్ మోటార్ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. రేవెల్లి శ్రీనివాస్, బందెల రాములు, కోండ్ర సడవలి, బందెల సంపత్, తదితరులు ఉన్నారు.

# పరకాల ఉద్యమ చరిత్రను తెలిపే చిత్రం రజాకార్

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది ఉద్యమకారులు రజాకార్ల చేతిలో మృతి చెందిన సంఘటనను చరిత్ర మనందరికీ చెప్తూనే ఉంది. శనివారం పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో రజాకార్ చిత్రాన్ని పరకాల బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ప్రాంత స్వతంత్ర ఉనికిని కాపాడుకునేందుకు ఎంతోమంది వీరులు రజాకార్లతో పోరాడిన సన్నివేశాలను చరిత్రకు ఎక్కించిన చిత్రం రాజాకార్ అని అన్నారు. దక్కన్ ప్రాంతంలో రజాకార్లు చేసిన హింసకాండ, మన మహిళలపై చేసిన వికృతి చేష్టలను, ప్రజల దాన, మాన ప్రాణాలు కాపాడేందుకు తెలంగాణ పౌరులు పోరాడిన రీతిని చూస్తే మన రోమాలు లేచాయన్నారు. పరకాల ప్రాంతంలో రజాకారులను ఎదిరించి పోరాడిన ఎంతోమంది ఉద్యమకారులను మన ముందు కనపడే విధంగా రజాకార్ సినిమా తీయడం జరిగిందని, రజాకార్ సినిమాను చూసి ప్రతి ఒక్కరు మన చరిత్రను తెలుసుకోవాలని కోరారు. మన చరిత్ర తెలుసుకొని తీసిన రజాకార్ సినిమా చిత్ర యూనిట్ కు పరకాల ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, బీరం రాజీ రెడ్డి, తడ్క విక్రమ్ గౌడ్, దాసరి వెంకన్న, కృపాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు ఉడుత చిరంజీవి, మహేందర్ రెడ్డి, జూపాక ప్రదీప్ ఉన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న రేవూరి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాముని పౌర్ణమి (హెూళీ) నుంచి 15 రోజుల పాటు జరిగే దామెర మండలం కొగిల్వాయి గ్రామంలోని చంద్రగిరి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం సందర్శించి శ్రీ చెన్న కేశవస్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం చంద్రగిరి కొండపైకి వెళ్లి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్నీ సందర్శించి జాతర ఏర్పాట్లపై చర్చించారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజులలో ఈ దేవాలయానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి నిత్య సౌకర్యాలు జరిగేలా తాను కృషి చేస్తానని అన్నారు. వచ్చే జాతర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా సౌకర్యాల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామస్తులు సహకారంతో జాతరను విజయ వంతం చేయాలని అందుకు కాంగ్రెస్ శ్రేణులు అండగా ఉండాలని ఆయన సూచించారు.

## రైతు బంధు నిధులు విడుదల చేయాలి

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** రబీ సీజన్ ప్రారంభమై నేటికీ మూడు నెలలు కావస్తున్న రైతుబంధు విడుదల చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని వెంటనే నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారని బ్యాంకర్లు కొత్త అప్పులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కొత్త అప్పులు ఇచ్చే విధంగా, రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా తాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాలలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, బానోత్ లింగయ్య, లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా అరెస్టు చేయడంపై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ కేంద్రంలో నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. కవిత అరెస్టు అక్రమమంటూ..ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కుట్రలో భాగమని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసేందుకే దుర్మార్గపు చర్యలకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు. ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అనుకూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్ర పన్నిఅరెస్ట్ చేయించాయని విమర్శించారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకుల కనుసన్నల్లోనే ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరించిందని ఆరోపిస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి

## మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు

**వరంగల్ వాయిస్, కాజీపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈఎల్ఎస్ కాజీపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉదయం రక్తదానం శిబిరం నిర్వహించినట్లు అసోసియేషన్ కాజీపేట బ్రాంచ్ సెక్రటరీ కుర్సపల్లి రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 70మంది రక్తదానం చేశారు. అదేవిధంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకురాలు గొట్టిముక్కల సాగరిక రమాకాంత్ కేక్‌కట్ చేసి ప్రారంభించారు.






ఈసందర్భంగా సుమారు 80మంది మహిళలకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్తినేని ధర్మారావు, సాగరిక మాట్లాడుతూ... అనేక ఏళ్లుగా రైల్వే కార్మిక నాయకుడు కుర్సపల్లి రవీందర్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందుకుసాగాలని సూచించారు. అనంతరం రైల్వే కార్మికోద్యమ నాయకుడు, ఏఐఆర్ఆర్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర యాదవరెడ్డి, ఏఐజీడీఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైల్వే కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మాధవరావు, సంజీవ, విజయ్‌కుమార్, కిషన్, రాజలింగం పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో దివ్యాంగ ఉద్యోగ, పాధ్యాయులకు ఎన్నిక విధుల నుంచి ముందుగానే మినహాయింపు ఇవ్వాలని దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ శనివారం వరంగల్ జిల్లా విద్యాశాధికారి డి.వాసంతిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. గతంలో చీఫ్ ఎలక్షన్ కమిషన్ దివ్యాంగులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఇచ్చిన ఆర్డర్ కాపీతో పాటుగా జిల్లాకు సంబంధించిన దివ్యాంగ ఉపాధ్యాయుల వివరాలను అంజేశారు. ఈ సందర్భంగా డీఈవో సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగ ఉపాధ్యాయుల విధులకు సంబంధించిన విషయం మా దృష్టిలో ఉందని, సత్వరమే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లుగా మహేందర్ తెలిపారు.

# దోపిడీకి పాల్పడ్డ కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలి

## కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ సెంటిమెంటుతో వచ్చి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్ర బృందం రాష్ట్రంలోని అన్ని రకాల వనరులను, ఖనిజాలను రాష్ట్ర బడ్జెట్ ను సిగ్గు, ఎగ్గు లేకుండా లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్ మండిపడ్డారు. కల్వకుంట్ల కవిత తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అనేక అవకతవకలలో పాలుపంచుకొని వేలాది ఎకరాల భూములను సొంతం చేసుకున్న విషయం కూడా వార్తా కథనాలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను భ్రష్టు పట్టించడమే కాక, సింగరేణి బొగ్గు గనుల వ్యవహారంలో అనేక వేల ఉద్యోగాలు అమ్ముకున్న ఉదంతం కూడా న్యాయ విచారణ చేస్తే బయట పడుతుందని తెలిపారు. అంతటితో ఆగకుండా సారా వ్యాపారంలో చొరబడి ఢిల్లీ లిక్కర్ మాఫియాలో కుంభకోణాల్లో కీలక పాత్ర పోషించి అడ్డంగా దొరికి చట్టపరంగా అరెస్టు కావడం సిగ్గు చేటని విమర్శించారు. రాక్షస పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేక ఇంకా రోడ్లపై పడి రాస్తా రోకో చేయడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పు చేసిన కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన, గ్రామపంచాయతీ సెక్రటరీ, నిన్న రాత్రి, గుండెపోటు రావడంతో వరంగల్ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. రాకేష్ సేవలు ఎర్రబెల్లి గూడెం గ్రామ ప్రజలు, ఎంతో మేలు కలిగించాయన్నారు. గ్రామ కార్యదర్శి రాకేష్ మరణం ఎంతో కలిసి వేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూర్చి వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని జిలకర యాదగిరి కోరుకున్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతనంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న అశ్విని తానాజీ వాకాడే ను 40, 37వ డివిజన్ల కార్పొరేటర్స్ మరుపల్లి రవి, బోగి సువర్ణ సురేష్ పోపా రాష్ట్ర నాయకుడు శామంతుల శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా డివిజన్ లో స్థానిక సమస్యలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని, వేసవి వచ్చింది కనుక నీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. అనంతరం కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ తప్పకుండా అన్ని డివిజన్స్ పర్యటన చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# అమ్మాపురంలో పోషణ్ పక్వాడ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఐసీడీసీ అధికారులు నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో సీపీడీఓ హైమావతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నరు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ "భేటీ బచావో" "భేటీ పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుకన్య సమృద్ధి యోజన లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సభ్యులు కవిత, పద్మ, అలివేలు, సరోజినీ, 30 మంది మహిళలు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 80 పరీక్ష ప్యాడ్లు, పెన్నులను, పెన్సిళ్లను శనివారంనడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలన్నారు. ఎల్లుండి నుంచి పదో తరగతి ప్రారంభమవుతున్న సందర్భంగా పరీక్ష సమయంలో విద్యార్థులకు ఒత్తిడి ఉంటుందని, దానిని పక్కకు పెడుతూ లక్ష్యంవైపు దూసుకెళ్లాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విదేశీ విద్యకు ఆర్థిక చేయూతనిస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉమ్మడి పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, కంఠాత్మకూరు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల వినయ్, పాలకుర్తి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** సీరోల్ మండలం చింతపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాదించాలని, పాఠశాలకు, తల్లితండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. స్ఫూ ర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీర్ అలీ, అస్గర్, సలీం, సోమనాధ రాజు, లలిత, లావణ్య, అనిత, కమల్ కిషోర్, రాధిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అశోక్



**వరంగల్ వాయిస్, లింగాల గణపురం :** మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా చిటుకుల అశోక్, కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్ చరణ్, కోశాధికారిగా టి.బాలును ఎన్నుకున్నారు. జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ దేవరాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా తమ పాఠశాల అడుగులు వేస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే ప్రతి పోటీ పరీక్షలనే కాకుండా ప్రతి సమస్యను కూడా స్వతాహగా పరిష్కారం వెతికేల విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీచైతన్య, డాక్టర్ వేలు, డాక్టర్ విజయలక్ష్మి, అఫ్జలున్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, రేగొండ :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని డీడబ్ల్యూఓ నాగేశ్వరరావు, సీడీపీఓ అవంతిక పేర్కొన్నారు. రేగొండ మండలం కేంద్రంలోని కమిటీ హాల్ లో శనివారం పోషణ్ పక్వాడ్ వార్షికోత్సవాల్లో భాగంగా సూపర్ వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసనలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా డీడబ్ల్యూఓ నాగేశ్వరరావు, సీడీపీఓ అవంతిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ కోసం చంటి పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతిఒక్కరూ అంగన్వాడీ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు, గర్భిణీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు సూచించారు. అనంతరం బత్తుల కావ్య కుమారుడికి అన్న ప్రాసన, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటీ పి.సుజాత, కే.ఉమామహేశ్వరి, టి.విమలాదేవి, కే. రజిత, ఆర్. సునీత, ఏ. దేవేంద్ర, ఆశ వర్కర్స్ స్వప్న, అసినా, ఇంద్ర, ఐకేపీ ఎం. సుమలత, జి.రజిత, ఏ.రజిత, అంగన్వాడీ, ఆశాలు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అనితా రెడ్డికి అవార్డు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నేషనల్ లెవల్ కన్జుమర్ రైట్స్ మీటింగ్ భద్రాద్రి కొత్తగూడెంలో ఓ ప్రవేట్ హల్ లో పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కాగా, తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి కూడా అతిథిగా పాల్గొన్నారు. వినియోగదారుల రక్షణ చట్టంపై అందరి కంటే ఎక్కువ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, వినియోగదారులు మోసపోకుండా చూడడం, మోసపోయిన వారిచే వినియోగదారుల కోర్టులో కేసులు వేయించి నష్ట పరిహారం ఇప్పించడం, ఇలా ఎన్నో సామాజిక హితం కోసం గత ఇరవై అయిదు సంవత్సరాలుగా ఆమె చేస్తున్న సేవలు గుర్తించి అత్యంత ప్రెస్టేజియస్ అవార్డు "తెలంగాణ రాష్ట్ర బెస్ట్ పర్ఫెక్ట్ పర్ఫామర్ లీడర్ అవార్డు " అందించామని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ తెలియజేశారు. అడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజ స్వామి, మిగతా అతిధుల చేతుల మీదుగా డాక్టర్ అనితా రెడ్డికి అవార్డును మెడల్ ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అత్యంత గౌరవ ప్రథమైన అవార్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అది కూడా తెలంగాణకు దక్కడం మరింత సంతోషంగా ఉందని, ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. ప్రతి జిల్లాలో వినియోగదారుల రక్షణ చట్టంపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తూ వినియోగదారులు మోసపోకుండా చూస్తానని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రమేష్, అడ్మిన్ డాక్టర్ రామానుజ స్వామి, రామ్ రెడ్డి, ఉషారాణి, నాగబండి రమేష్, మధుబాబు, మంగ, దేవా సాంబమూర్తి, జైపాల్ రెడ్డి, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్ర శేఖర ప్రసాద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో శనివారం నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. రాజీ మార్గమే రాజమార్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ చంద్రశేఖరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్, చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల కక్షిదారుల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియజేసి రాజీ కుదుర్చుకుని, కుటుంబసభ్యులతో, బంధువులతో ప్రశాంతమైన జీవితాన్ని ఆనందంగా గడపాలన్నారు. ప్రతి మనిషి ఒక 5 నిమిషాల పాటు ధ్యానంలో ఉండి వారు మన విలువైన జీవితం గురించి ఆలోచిస్తే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన సూచించారు. కక్షిదారులు తమ న్యాయవాదులతో నేరుగా కోర్టులో హాజరై తమ కేసులను పరిష్కరించుకోవాలని, జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసుల్లో మొత్తం పెండింగ్ కేసు లను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు. పెండింగ్ లో ఉన్న 7,233 కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో చర్యలు తీసుకోనున్నారు. కాగా 830 క్రిమినల్ కేసులు, 163 చెక్ బౌన్స్ కేసులు, 247 కుటుంబ తగాదా కేసులు,182 మోటార్ వాహన ప్రమాద కేసులు,133 సైబర్ నేరాల కేసులు, 3,121 ఈ పిటీ కేసులు, 2,557 సివిల్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

# కల్వకుంట్ల కుటుంబాన్ని కఠినంగా శిక్షించాలి

### కూరపాటి వెంకటనారాయణ



వరంగల్ వాయిస్, హనుమకొండ : తెలంగాణ సెంటిమెంటుతో వచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్ర బృందం రాష్ట్రంలోని అన్ని రకాల వనరులను, ఖనిజాలను రాష్ట్ర బడ్జెట్ ను సిగ్గు ఎగ్గు లేకుండా లక్షల కోట్ల రూపాయల కు దోచుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విమర్శించారు. ప్రతి రంగంలో, ప్రతి వ్యవస్థలో దోపిడీ జరిగిందని, ఇటీవలి శ్వేత పత్రాలు విచారణ నివేదికలు తెలిపాయన్నారు. కల్వకుంట్ల వారి బంధుమిత్రులు తెలంగాణ రాష్ట్ర వనరులను, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిన ఉదంతాలు ఎన్నెన్నో బయటకి వస్తున్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న కుటుంబ సభ్యులు తమ ఆస్తులను దేశ విదేశాల్లో దాచుకొని అధికారం కోల్పోయిన తర్వాత నంగనాచి లాగా చిలక పలుకులు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే తెలంగాణ మహిళలు గౌరవప్రదంగా జీవించే విశిష్టమైన వర్గం కానీ, దురదృష్టకరమైన విషయం బ్యూటీ పార్లర్ నడిపి జీవనం గడిపిన కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అనేక అవకతవకలలో పాలుపంచుకొని వేలాది ఎకరాల భూములను సొంతం చేసుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను భ్రష్టు పట్టించింది ఆమెనని, నిజామాబాద్ లో 2016లో జరిగిన గ్రూప్ వన్ పరీక్షల కేంద్రం ఫలితాలు తెలియచేస్తున్నాయి. సింగరేణి బొగ్గు గనుల వ్యవహారంలో అనేక వేల ఉద్యోగాలు అమ్ముకున్న ఉదంతం కూడా న్యాయ విచారణ చేస్తే బయట పడుతుందని అన్నారు.అంతటితో ఆగకుండా సారా వ్యాపారంలో చొరబడి ఢిల్లీ లిక్కర్ మాఫియాలో కుంభకోణాల్లో కీలక పాత్ర పోషించి అడ్డంగా దొరికి చట్టపరంగా అరెస్టు కావడం సిగ్గు చేటన్నారు. రాక్షస పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఇంకా రోడ్లపై పడి రాస్తా రోకో చేయడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బోర్ల బొక్కల పడ్డప్పటికీ, దోపిడిదారులు అవకాశవాదులైన నాయకులంతా వెళ్లిపోయినప్పటికీ ప్రజా వ్యతిరేక పార్టీని మూసి వేయకుండా తిరిగి బజార్ న పడడం హాస్యాస్పదం, ఆప్రజాస్వామీకమని గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు ఉద్యోగులు నిరుద్యోగులు కవిత అరెస్టు గురించిన రాస్తారోకోలను అరాచకాలను ఖండించాలని కోరారు. విలేకరుల సమావేశంలోతెలంగాణ ఉద్యమకారులు వేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణతో పాటు చిత్తకేది కుమారస్వామి, డాక్టర్ వీరస్వామి, వీరబ్రహ్మం, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నగరంలో అత్యంత అరుదైన చికిత్స



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓ తల్లి గర్భంలో మూడు శిశువులు ఒకే అమ్మిమాటిక్ పోరచే కప్పబడి ఉండగా అత్యంత అధునాతన పద్ధతిలో అందించి ఒక శిశువును తొలగించినట్లు హనుమకొండలోని డాక్టర్ శిరీష ఫీటల్ మెడిసిన్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ శిరీష తెలిపారు. వరంగల్ లో మొట్టమొదటిసారిగా ఈ విధానంలో చికిత్స అందించామని వివరించారు. వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన గూగులోతు సంతోష (29) 15 వారాల గర్భవతి చికిత్స నిమిత్తం తమ వద్దకు వచ్చారని తెలిపారు. ఈమె గర్భంలో ఒకే పుర కింద మూడు శిశువులు ఉన్నట్లు గుర్తించామని వివరించారు. పొటాషియం క్లోరైడ్ ఇంజక్షన్ తో ఒక శిశువును తొలగించే అవకాశం ఉన్నప్పటికీ, ఒకే పొర కింద ఉండడం వల్ల తొలగించడం సాధ్యం కాలేదన్నారు. కొన్ని ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల ముగ్గురు శిశువులు చనిపోయే ప్రమాదం ఉంటుదని తెలిపారు. ఈ కష్టమైన కేసులో ముంబై నుంచి ఓ ప్రత్యేకమైన లేజర్ మిషన్ తెప్పించి అత్యంత న్యాయమైన అల్ట్రాసౌండ్ మిషన్ సహాయంతో లేజర్ ఫైబర్ ను పంపించి ఒక శిశువును తగ్గించామన్నారు. అత్యంత క్లిష్టమైన అరుదైన శస్త్ర చికిత్సను హనుమకొండలో నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ఇలాంటి కేసులు ఒకటి రెండు జరిగాయన్నారు. హైదరాబాద్ నగరంలో 75వేల నుంచి 90వేల ఖర్చు గాక హనుమకొండలో మాత్రం రూ.35వేలతో చికిత్స అందించామని, ప్రస్తుతం తల్లితో పాటు రెండు శిశువులు క్షేమంగా ఉన్నాయని పీటల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ శిరీష తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్

## కవిత అరెస్ట్ అప్రజాస్వామిక చర్య
## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ను నిరసిస్తూ స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో చేపట్టిన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో బయలుదేరి నేషనల్ హైవేపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ లోకసభ ఎన్నికల ముందు భారత రాష్ట్ర సమితిని మానసికంగా దెబ్బతీయలని ఆలోచన తో కుట్రపన్నుతున్నారని ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం భారత రాష్ట్ర సమితి పార్టీని అనగదొక్కే క్రమంలో భాగమేనని అన్నారు. సికింద్రాబాద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ, అదే రోజు కవితను ఈడీ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య వాదులందరూ దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కొద్దీ శాతం ఓట్లతో మాత్రమే బీఆర్ఎస్ ఓడిందని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పటిష్టంగా ఉందన్నారు. మానసికంగా కృంగదీయడం కోసమే ప్రతిపక్షాలను కాంగ్రెస్, బీజేపీలు చేర్చుకుంటున్నాయన్నారు. స్టేషన్ ఘనపూర్ కార్యకర్తలందరూ భారత రాష్ట్ర సమితి వెంటే ఉన్నామన్నారు. ప్రజల పక్షాన మా గొంతు ఎత్తుతామని, బజేపీ దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. 304 సీట్లు గెలిచిన బీజేపీకి అభ్యర్థులు దొరకక అభ్యర్థులను వివిధ పార్టీల నుంచి చేర్చుకోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, రైతుల పైన ప్రేమ ఉంటే వాళ్ల పంటలకు నీరిచ్చి రైతులను కాపాడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతుల కోసం, హక్కుల కోసం పోరాడుతామన్నారు. అనంతరం ధర్నా కేంద్రం నుంచి ఘనపూర్ శివునిపల్లి రోడ్డు గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ఉత్పత్తులపై నైపుణ్య శిక్షణ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర తెలంగాణ వ్యవసాను విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో నాంచారి మడూరు రైతు వేదికలో ఎస్-ఎస్సీఎస్పీసీ షెడ్యూలు కులాలు, తెగలు ద్వారా 26 మంది మహిళలకు నైపుణ్య శిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 14 రోజులు పాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరికి రాగిలడ్డు, జోన్నలడ్డు, జోశ్నమురులలు, సజ్జలడ్డు సాములడ్డు, రాగికార, రాగి జావా ఎలా తయారు చేయాలో వివరించారు. చివరి రోజు ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, శాస్త్ర వేత్తలు కిషోర్ కుమార్, ఏఓ కుమార్ యాదవ్, ఏఈఓ జమునలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అధికారులకు అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల కమిషన్ నిబంధనలు( గైడ్ లైన్స్ ) ఖచ్చితంగా పాటించాలని ఏఆర్ఓ/ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్ లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)అవగాహనపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్ఓ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల్లో బల్దియా పరిధిలోని నియోజక వర్గాల పరిధిలో గల ప్రభుత్వ విశ్రాంత గృహాలు, పాఠశాలలు, విద్యా సంస్థలపైన ఉన్న వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్ లు,పెయింటింగ్ లు వెంటనే తొలగించాలన్నారు. ఎన్నికల నియమావళి అమలు సందర్భంలో క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) సుమారు 2 నెలల వరకు అమలులో ఉంటుందని, క్లాజ్-6 ఎంసీసీ ప్రకారం నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు భవనాలు గోడలపై ఉన్న రాజకీయ పార్టీ సంబంధ రాతలను తొలగించాల్సి ఉంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 106-వరంగల్ (తూర్పు) నియోజక వర పరిధిలో సుమారు 8-9 వేల బ్యానర్ లు పోస్టర్ లు తొలగించడం జరిగిందని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలకు మినహాయింపు ఉంటుందనిఈ సందర్భంగా ఏఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనుసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డా.రాజేష్, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, డీఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుల గిడ్డంగి సందర్శన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ జిల్లాలోని వ్యాక్సిన్ స్టోరేజ్ రూమ్ ను, అదేవిధంగా మందుల గిడ్డంగిని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను, పాలియేటివ్ తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వ్యాక్సిన్ స్టోర్ రూమును పరిశీలించి బెన్ఫిషర్స్ కు ఇచ్చేటప్పటికీ వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్ అయ్యేవిధంగా చూడాలని కోరారు. అదేవిధంగా డీఈఐసీకి వచ్చే పేషెంట్స్ ని జాగ్రత్తగా చూడాలని, వారికి తగిన విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చే శాంపుల్స్ ని, టీ హబ్ లో త్వరగా పరీక్షించి , రిజల్ట్స్ త్వరగా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, ఇంచార్జి డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్ హెచ్ఎం డీపీఓ రుక్మొద్దీన్, ఫార్మసిస్ట్ రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాకు ప్రణాళికాబద్ధంగా చర్యలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బల్దియా ద్వారా నగర ప్రజలకు సేవలందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో తాగునీటి సరఫరాకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, నీరందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా ట్యాంకుల ద్వారా నీరంధించాలన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టడంతో పాటు నిత్యంక్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ నిర్వహణపై సమీక్షిస్తూ ప్రతిరోజు బల్దియా వ్యాప్తంగా పారిశుద్ధ్యం పక్కాగా జరగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఉప కమిషనర్ రవీందర్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండలంలోని పలు గ్రామాలలో పరకాల శాసనసభ్యుడు, అభివృద్ధి ప్రదాత రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. కతాత్మకూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 4.90లక్షలు విడుదల కాగా అందులో నుంచి మొదట గ్రామంలో ప్రజలకు ఎలాంటి మంచి నీటి కొరత ఉండకుండా నల్లాల బావి నుంచి పాత ట్యాంక్ వరకు పైపు లైన్ మరమ్మతుల కోసం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. చౌటుపర్తి గొల్లపల్లి గ్రామాలకు రూ.5.80 లక్షలతో , కౌకొండ గ్రామానికి రూ.3.40 లక్షలతో, రామకృష్ణపూర్ గ్రామానికి రూ.4.95 లక్షలతో పైప్ లైన్ నిర్మాణం కోసం, నార్లపూర్ గ్రామంలో రూ.1.50 లక్షలతో మంచినీటి బావి నుంచి మిషన్ భగీరథ ట్యాంక్ వరకు కొత్త పైపుల నిర్మాణం, వరి కోల్ గ్రామంలో రూ. 4.90 లక్షలతో గ్రామ పంచాయతీ నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు కొత్త పైపలైన నిర్మాణం, పులిగిల్ల గ్రామంలో రూ.2 లక్షల రూపాయలతో మంచినీటి బావి నుంచి మిషన్ భగీరథ ట్యాంక్ వరకు కొత్త పైపులైన్, చర్లపల్లి గ్రామంలో రూ.13.5 లక్షలతో బీసీ, ముదిరాజ్ ,ఎస్సీ కాలనీలో మంచినీటి సౌకర్యం కోసం పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ నడికూడ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మంచి నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్టు వారు తెలిపారు. గతంలో కంటే నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంతాత్మకూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భార్గవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భైరపాక భద్రయ్య, ప్రధానకార్యదర్శి రాయిడి రాజి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం మహేందర్, కోశాధికారి బొమ్మకంటి విజేందేర్, సీనియర్ నాయకులు మంద ధనంజయ్, మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గూడూరు మొగిలి, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల పరిధిలోని కొంకపాక అంతపాక గ్రామంలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం గోపనపల్లి శ్రీ దూడేల మల్లన్న స్వామి వారి దేవాలయ చైర్మన్ రాధిక తో ప్రమాణస్వీకార చేయించారు. ఆ తర్వాత వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో రూ.30 లక్షలతో సైన్స్ ల్యాబ్, సీసీ రోడ్లు, ఉప్పరపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల పనులకు, నల్లబెల్లి గ్రామంలో రూ.30 లక్షలతో సైన్స్ ల్యాబ్, సీసీ రోడ్ల పనులకు, ఇల్లంద గ్రామంలో రూ.20 లక్షలతో, రామారం గ్రామంలో రూ.2 కోట్లతో సీసీ రోడ్ల పనులకు, వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.8 లక్షల 50 వేలతో కిచెన్ షెడ్ కోసం వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్యన్న, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 4.9 మిలియన్ ఫాలోవర్లు




వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మీ. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.




## వైభవంగా వెంకటేశ్ కూతురు వివాహం

టాలీవుడ్ సీనియర్ నటుడు దగ్గుబాటి వెంకటేష్ రెండో కుమార్తె హవ్యవాహిని వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. విజయవాడకు చెందిన డాక్టర్ పాతూరి వెంకటరామారావు కుమారుడు డాక్టర్ నిషాంత్ తో కలిసి హవ్యవాహిని ఏడడుగులు వేసింది. రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వివాహ వేడుక జరుగగా.. ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కాగా ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఓజి కొత్త పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించ నున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.




## విడుదలకు సిద్ధం

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.

# మహిళల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ**



**వరంగల్ వాయిస్, ములుగు :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు నియోజకవర్గంలో సీతక్క సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు చేశారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్, మరో రూ.10 లక్షలతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం, చిన్న గుంటూరు పల్లెలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు, కాసిందేవిపేట గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం వేంకటాపూర్ మండలంలోని లక్ష్మి దేవిపేట, భూర్గు పేట గ్రామాల మధ్యలో ఉన్న బొదర వాగుపై రూ.1.15 కోట్లతో హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు-104, గోవిందారావు పేట-45, వేంకటాపూర్-77 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. తదుపరి గ్రామీణ మంచినీటి సరాఫరా విభాగం (ఆర్ డబ్ల్యూఎస్) చే జిల్లాలోని గ్రామ పంచాయతి సెక్రెటరీలకు తాగునీటి పరిక్ష పరికరాలను మంత్రి పంపిణీ చేశారు. రాబోయే వేసవి కాలంలో జిల్లా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ పంచాయతి పరిధిలోని ఓహెచ్ ఎస్ ఆర్ లలోని నీటిని పరీక్షించి వాటర్ విడుదల చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, సీహెచ్.మహేందర్ జి, ఆర్ డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మలేశం, ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి, రజిత, ప్రజా ప్రతినిధిలు, సంబంధిత అధకారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### పోషణ పక్షం ప్రారంభం..

ఐసీడీఎస్ ములుగు ప్రాజెక్ట్ అధ్వర్యంలో పోషణ అభియాన్ లో భాగంగా డీలర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంగన్ వాడీ కేంద్రం లబ్ధిదారుల్లో ఆరు నెలలు పూర్తయిన పిల్లలకి అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వినియోగించుకొని పోషణలోపం లేకుండా చూసుకోవాలన్నారు. చిరు ధాన్యాల ప్రదర్శన తిలకించి వీటిని నిత్యం ఆహారములో భాగంగా వినియోగించుకొని రక్త హీనత లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జెఎం స్వర్ణలత లెనిన, జిల్లా మైనారిటీ శాఖ అధికారిని ఈపీ ప్రేమలత, సీడీపీఓ స్వాతి, సూపర్ వైజర్లు భాగ్యలక్ష్మి, సరస్వతి, పోషణాభియన్ వెంకట్ రాజ్, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# మోగిన నగరా

**మే 13న ఎన్నికలు, జూన్ 4న కౌంటింగ్**

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు ఎన్నికలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సార్వత్రిక ఎన్నికలు-2024 నగరా మోగింది. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. జూన్ 16తో 18 వ లోక్ సభ గడువు ముగియనున్న నేపత్యంలో జూన్ 16 లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఈసీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 96.28 కోట్ల మంది ఓటర్లున్నారని ఈసీ తెలిపింది. ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 10.5 లక్షల పోలింగ్ కేంద్రాల్లో 1.50 కోట్ల మంది విధులు నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. ఇందుకుగాను 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించనున్నారు. కశ్మీర్ లో కూడా ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని ఈసీ తెలిపింది.

### తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు..

రెండు తెలుగు రాష్ట్రాల్లో మే 13న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఏప్రిల్ 18నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహారణ ప్రక్రియ చేపట్టనున్నారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ చేపట్టనున్నారు. అయితే గతంలో మొదటి విడతలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించగా, ఈ సారి నాలుగో విడతలో ఈ ఎన్నికలు జరుగనున్నాయి.

# కష్టపడితే ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయి

**వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ వాయిస్, క్రైం :** కష్టపడి పనిచేయాలనుకునే యువతకు ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో టీఎంఐ ఫౌండేషన్ సహకారంతో హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను సీపీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగ యువత క్యూ కట్టారు. ఇరువైకి పైగా కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు విద్యార్థతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్దేశించి సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందన్నారు. యువత తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. జాబ్ మేళాలో ఎంపికై వారికి సీపీ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి, టీఎంఐ ఫౌండేషన్ చైర్మన్ మురళీధరన్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్, సంజీవ్, సత్యనారయణ రెడ్డి, షూకూర్, కేడీసీ ప్రిన్స్‌పాల్ రాజీరెడ్డి, టీఎంఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణతో పాటు వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్, యువత పాల్గొన్నారు.

# కేయూ భూములు కాపాడండి..

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** భూ కబ్జాదారుల నుంచి కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలని, వెంటనే చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరుతూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం కేయూ రిజిష్టర్ కి వినతి పత్రం అందజేశారు. టెండర్ డేట్ ముగిసినా ప్రహరీ పనులు ఎందుకు మొదలుపెట్టలేదంటూ నిలదీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, రెండు జిల్లాల నాయకులు, తీగల భరత్ గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చల్లా జైపాల్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్, వన్నాల వెంకటరమణ, జన్ను మధు, మార్టిన్ లుధార్, రఘునరెడ్డి, భరత్ వీర్, అరణ్య రెడ్డి, శ్రీరాం రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లలో చైతన్యం కలిగించాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో లోక్ సభ ఎన్నికలు-2024 పై స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రమాకాంత్, డీఆర్డీఓ నాగపద్మజ, డీఈఓ డాక్టర్ అబ్దుల్ హై, జీడబ్ల్యు ఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, సెంట్రల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మెప్మా పీడీ బద్రునాయక్, డిస్ట్రిక్ట్ యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, డీడబ్ల్యుఓ మధురిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మాడవీధుల నిర్మాణం షురూ..



**వరంగల్ వాయిస్, కల్చరల్ :** సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి సన్నిధిలో చేపట్టనున్న మాడవీధుల నిర్మాణ పనులను శనివారం కూడా అధికారి అజిత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, ఆలయ అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ సూపరింటెండెంట్ విజయ్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com